ఎరువుల పంపిణీలో ప్రభుత్వాలు విఫలం

- మంథనిలో ధర్నా
- కాల్వశ్రీరాంపూర్, ధర్మారంలో అన్నదాతల పడిగాపులు, ఆందోళన


మంథని: ధర్నా చేస్తున్న నాయకులు


కాల్వశ్రీరాంపూర్‌లో ఎరువుల కోసం క్యూలైన్లో రైతులు

మంథని: రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ ఆరోపించారు. యూరియా కొరతను నిరసిస్తూ సోమవారం మంథని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎరువుల సరఫరా విషయంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే కానీ రైతుల సమస్య తీర్చడం లేదన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదంటూ మంత్రులు చేస్తున్న ప్రకటనలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తామన్నారు. సీపీఎం నాయకులు ఆర్ల సందీప్, సురేశ్, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల కోసం అన్నదాతల పడిగాపులు

కాల్వశ్రీరాంపూర్: పొద్దున లేస్తే పొలం పనులకు వెళ్లే అన్నదాతలు ఎరువుల కోసం సొసైటీ వద్ద పడిగాపులు కాస్తున్నారు. భారీ క్యూలైన్లతో విసిగి వేసారి పోతున్నా రాష్ట్ర సర్కార్‌కు కనిపించడం లేదా అని మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఆరోపించారు. కాల్వశ్రీరాంపూర్‌లో సోమవారం విలేకరుల ఆయన సమావేశంలో మాట్లాడారు. రైతులు ఇబ్బంది పడుతుంటూ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందించకుంటే రైతుల పక్షాన ధర్నాలు, ఆందోళనలు చేపడదామని పేర్కొన్నారు. నాయకులు మాజీ ఎంపీటీసీ దూపం సంపత్‌కుమార్, ఇబ్రహీం, రవి, ఖదీర్, మల్లయ్య, లక్ష్మారెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

యూరియా అందక ఆందోళన

ధర్మారం: మండలంలోని మేడారం, పత్తిపాక సింగిల్‌విండో ద్వారా రైతులకు యూరియా బస్తాలు అందిస్తున్నారు. అయితే పాసుబుక్ ప్రకారంగా ఎకరాకు ఒక బస్తా చొప్పున ఆధార్‌కార్డు, పాసు పుస్తకం ద్వారా అందిస్తున్నారు. అయితే ఇందుకు భిన్నంగా సోమవారం మేడారం, పత్తిపాక సింగిల్ విండో సిబ్బంది ప్రతీ రైతుకు ఒక బస్తా మాత్రమే ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగును బట్టి నెలవారీగా అధికారులు ఎరువులకు సంబంధించి పంపించాల్సి ఉండగా తక్కువగా పంపించటంతో యూరియా కొరత ఏర్పడుతోందని రైతులు వాపోతున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా అందించాలని, లేని పక్షంలో ధర్నా చేస్తామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.



రామగుండం: కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది అక్బర్‌నగర్‌లో మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో రైల్వేస్టేషన్ వరకు కొనసాగిన పారిశుధ్య సిబ్బందికి అదనంగా అక్బర్‌నగర్‌కు బాధ్యతలు అప్పగించారు. దీంతో పారిశుధ్య నిర్వహణలో కార్మికులు అలసత్వం ప్రదర్శించడంతో ప్రధాన రహదారికి ఇరువైపులా ఎక్కడికక్కడ చెత్తాచెదారం, ఏపుగా పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ఈ విషయమై అక్బర్‌నగర్‌కాలనీ వాసులు సదరు కార్మికుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ సందర్శించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

క్లుప్తంగా

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


మాట్లాడుతున్న డీవైఎస్‌వో సురేశ్

సుల్తానాబాద్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డీవైఎస్‌వో సురేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ఐబీఎస్ పాఠశాలలో సోమవారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, సుల్తానాబాద్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ప్రణయ్, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు షీటీం నిరంతర పర్యవేక్షణ

పెద్దపల్లిరూరల్: మహిళల రక్షణ కోసం షీటీం బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయని షీటీం సభ్యురాలు స్నేహలత అన్నారు. పెద్దపల్లి శివారు రంగంపల్లిలోని చైతన్య వొకేషనల్ కాలేజీలో సోమవారం విద్యార్థులకు అవగాహన ఆమె కల్పించారు. పోకిరీల నుంచి వేధింపులకు గురైతే వెంటనే 63039 23700 నంబర్‌కు లేదా డయల్100కు సమాచారం అందించాలన్నారు. సభ్యులు మౌనిక, సురేశ్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలంలోని సమస్యలు పరిష్కరించాలి

కమాన్‌పూర్: మండలంలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ నాయకులు ఆరోపించారు. బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాయలం, ప్రభుత్వ పాఠశాల, పశువుల ఆస్పత్రి, అంగన్‌వాడీ కేంద్రాలను పార్టీ నాయకులు సందర్శించారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో మందులు అందుబాటులో లేవని, మండల కేంద్రంలో పారిశుధ్యం లోపం లోపించకుండా దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. మండలంలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీశ్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, జంగపెల్లి అజయ్, ఇరుగురాల పోశం, మల్లారపు అరుణ్, బర్ల సది, పెద్దపల్లి శ్యాం పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక వికాసం


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

ధర్మారం: విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక వికాలం కలుగుతుందని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఇన్‌చార్జి తహసీల్దార్ ఉదయ్‌కుమార్ అన్నారు. మండలంలోని నందిమేడారంలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలుర విద్యాలయంలో సోమవారం ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడాపోటీలను వారు ప్రారంభించారు. విద్యాలయం ప్రిన్సిపాల్ విద్యాసాగర్, ప్రధానోపాధ్యాయులు వసంత, శ్రీనివాస్‌రావు, వేణుగోపాల్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కార్యదర్శి తుమ్మల సౌజన్య, పీఈటీలు శ్రీనివాస్, గౌతం, కుమార్, కొమురయ్య, స్రవంతి, మమత, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, సురేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నేతలకు ప్రాధాన్యమా?

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని పలువార్డుల్లో వార్డు ఆఫీసర్లు ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యం ఇస్తున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్‌ను సోమవారం కలిసి ఫిర్యాదు చేశారు. 19వ వార్డులో వార్డు ఆఫీసర్ లక్ష్మినర్సయ్య కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా వనమహోత్సవం మొక్కలు పంపిణీ చేశారన్నారు. వార్డు ఆఫీసర్లు సరిగా విధులు నిర్వర్తించడం లేదన్నారు. నాయకులు బెక్కం ప్రశాంత్, స్వామి, ఖదీర్‌ఖాన్, కార్తీక్, వెన్నం రవీందర్, బాబా ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు పనిముట్లు ఇవ్వాలి

కోల్‌సిటీ: నగరపాలక సంస్థలో పనిచేస్తున్న తాత్కాలిక పారిశుధ్య కార్మికులకు సకాలంలో పనిముట్లు ఇవ్వాలని ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులతో సోమవారం వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త సేకరణ కార్మికులకు చేతిగ్లౌజ్, మాస్కులు, డెటాల్ లోషన్, సబ్బులు, కొబ్బరినూనె, బెల్లం, టవల్స్, చెప్పులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

బాధితురాలికి గ్రామస్తుల ఆపన్నహస్తం


నగదు అందజేస్తున్న సురేశ్, కిషన్

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లికి చెందిన బాలసాని పద్మకు ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు గ్రామస్తులు. గ్రామానికి చెందిన పద్మ(శ్రావణి) పదిరోజుల క్రితం వరిపొలం కలుపు తీత పనులకు వెళ్లింది. పొలంలో ఏదో విషపురుగు కుట్టింది. భర్త పోచం వెంటనే కరీంనగర్‌లోని ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించి అపస్మారక స్థితిలోకి వెళ్లిన పద్మను వైద్యులు హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స కోసం దాదాపు రూ.3లక్షల వరకు ఖర్చయింది. అయితే వైద్యులు మరో రూ.1.50లక్షలు వైద్య చికిత్సకు అవసరమవుతాయని తెలిపారు. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఓడ్నాల సురేశ్‌కు ఈ విషయం తెలిపారు. స్పందించిన సురేశ్ గ్రామ వాట్సాప్ గ్రూప్, ఇతర సోషల్‌మీడియా గ్రూపుల్లో పోస్టు చేశాడు. దాతలు స్పందించారు. సురేశ్ అకౌంట్‌కు వచ్చిన రూ.81,701 సోమవారం గ్రామానికి చెందిన ఓడ్నాల కిషన్‌తో కలిసి పద్మకు అందజేశారు.

మంత్రిని కలిసిన ఎస్ఈ


మంత్రితో ఎస్ఈ దస్తగిరి

రామగుండం: కాళేశ్వరం ప్రాజెక్టు రామగుండం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ.దస్తగిరి సోమవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఆయన క్వార్టర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు విషయమై పలు అంశాలపై చర్చించినట్లు ఎస్ఈ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మైనార్టీస్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.రియాజ్ అలీ తదితరులు ఉన్నారు.

పంచాయతీ భవనం నిర్మించాలని సైకిల్‌యాత్ర


డప్పుచప్పుళ్ల మధ్య సైకిల్‌యాత్ర ప్రారంభించిన తువ్వ సతీశ్

పాలకుర్తి/పెద్దపల్లిరూరల్: మండలంలోని బసంత్‌నగర్‌లో పంచాయతీ భవన నిర్మించాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తువ్వ సతీశ్‌యాదవ్ సోమవారం సైకిల్‌పై ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న పంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాత భవనాన్ని కూల్చివేశారు. మూడేళ్లు కావస్తున్నా ఇప్పటికీ నూతన భవనం నిర్మించలేదని సతీశ్‌యాదవ్ తెలిపారు. జిల్లా కేంద్రానికి సైకిల్‌పై వెళ్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు పంచాయతీ భవనాన్ని కూల్చివేసిన స్థలంలో స్థానిక ప్రజలతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డప్పుచప్పుల్లతో సైకిల్‌యాత్రను ప్రారంభించారు.

మార్కెట్‌కు దీటుగా ముందుకు సాగాలి

గోదావరిఖని: ప్రస్తుత పోటీమార్కెట్‌కు దీటుగా ముందుకు సాగాలని కోఆర్డినేషన్ జీఎం సుభానీ పేర్కొన్నారు. ఆర్జీ–2 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నాలెడ్జ్ డే నిర్వహించారు. సింగరేణిలో బొగ్గు మార్కెటింగ్, బొగ్గు తరలింపు, బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తిపై మాట్లాడారు. ఆర్జీ–2 జీఎం బి.వెంకటయ్య, ఎస్ఓటూ జీఎం రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్‌మెహ్రా, ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్‌హరిజన్, ఎస్.సంతోష్‌కుమార్, డీజీఎం పర్సనల్ పి.అరవింద్‌రావ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డీజీఎం సివిల్ ధనుంజయ, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, వర్క్‌షాప్ డీజీఎం రాంరెడ్డి పాల్గొన్నారు.

సురవరం సంతాప సభ

గోదావరిఖని: సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సభ సోమవారం స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, మడ్డి ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

రామగుండం: సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్‌లో సోమవారం సింగరేణి ఆర్జీ–1 ఏరియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రైతులకు సరిపడా యూరియా నిల్వలు

పాలకుర్తి: మండల పరిధిలోని 2 పీఏసీఎస్, 1 డీసీఎంఎస్ కేంద్రాల్లో ప్రస్తుతం 10 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు యూరియా కోసం ఆందోళన చెందొద్దని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని గోదాముల్లో నిల్వ ఉన్న యూరియాను సోమవారం పరిశీలించారు. అవసరానికి మించి ఎవరైనా ఇళ్లలో యూరియా దాచి ఉంచితే బస్తాలను స్వాధీనం చేసుకుని వారిపై 6ఏ కింద కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

యువత రక్తదానానికి ముందుకు రావాలి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, బ్రహ్మకుమారి శ్రీసరియ విశ్వవిద్యాలయం, లయన్స్‌క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 25మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ రాజగోపాల్, సిస్టర్ బీకే మనీషా, శ్రీకాంత్, ప్రిన్సిపాల్ తొడుపునూరి శ్రీనివాస్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో భవన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థకు చెందిన శారదానగర్‌లోని మున్సిపల్ నర్సరీలో చేపట్టిన భవన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య, జిల్లా కోశాధికారి తాళ్లపల్లి సురేందర్, నగర కార్యదర్శి ఆసాల నవీన్ డిమాండ్ చేశారు. జీజీహెచ్ ఆస్పత్రికి అనుసంధానంగా ఉండేలా మున్సిపల్ నర్సరీలో ఈ భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారని వస్తున్న ఆరోపణలతో, సోమవారం ఏఐవైఎఫ్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భవన నిర్మాణంపై సంబంధిత అధికారులు వాస్తవాలను వెల్ల డించాలని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

• వృద్ధురాలి ఆత్మహత్య

పెద్దపల్లిరూరల్: మండలంలోని సబ్బితం గ్రామానికి చెందిన గుర్రాల లక్ష్మి(79) సోమవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. మనస్తాపం చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడిందని పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేశ్ తెలిపారు. మృతురాలి కుమారుడు లక్ష్మీరాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

• అనారోగ్యంతో పారిశుధ్య కార్మికుడు మృతి

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికునిగా పనిచేసే పులిపాక శంకర్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుని అంత్యక్రియల నిర్వహణకు ప్రభుత్వ అందించే రూ.10వేలు ఎంపీడీవో లలితతో కలిసి కార్యదర్శులు తిరుపతి, ప్రవళిక మృతుని భార్య లతకు అందజేశారు.

• రాజరాజేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ నిర్వహించారు. అనంతరం ఆలయ పునర్ నిర్మాణ దాత నల్ల సంధ్యమనోహర్‌రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

• గణేశ్ మండప నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

కమాన్‌పూర్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో నెలకొల్పే గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ సూచించారు. కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడారు. నిబంధనలు పాటించకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

• యూరియాపై అపోహలు వద్దు

మంథని: యూరియా కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, రైతులు అపోహపడొద్దని మంథని ఏడీఏ అంజనీ మిశ్రా తెలిపారు. గతేడాది 2278 మెట్రిక్ టన్నుల యూరియా వస్తే ఈసారి 3375 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అయిందని పేర్కొన్నారు. వారంరోజుల్లో మరింత యూరియా వస్తుందన్నారు.

• ఆందోళన వద్దు

కాల్వశ్రీరాంపూర్: యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దని కాల్వశ్రీరాంపూర్ ప్యాక్స్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతేడాది వర్షాకాలం ఖరీఫ్ సీజన్‌కు 520 మెట్రిక్ టన్నుల యూరియా అందించామని, ఈ సీజన్‌లో ఇప్పటివరకు 620 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించామని పేర్కొన్నారు.

• రైతులకు అండగా సహకార సంఘం

మంథని: కష్టకాలంలో రైతులకు యూరియా అందిస్తూ సహకార సంఘం అండగా నిలుస్తుందని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. పీఏసీఎస్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 16,127 యూరియా బస్తాలను విక్రయించినట్లు వెల్లడించారు. యూరియా కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

• కొండచిలువ హతం

ముత్తారం: మండలంలోని సీతంపేటలో గొర్లకాపర్ల చేతిలో సోమవారం కొండచిలువ హతమైంది. గ్రామానికి చెందిన కురాకుల రాయమల్లు, రజనీకాంత్ గొర్లను కాయటానికి అడవికి వెళ్లారు. గొర్లు మేత తినే క్రమంలో ఓ కొండచిలువ కనిపించడంతో ఆ గొర్ల కాపరులు భయాందోళనకు గురయ్యారు. తమ వద్ద ఉన్న గొడ్డల్లు, కర్రలతో కొండచిలను చంపారు.

• చికిత్స పొందుతూ మహిళ మృతి

కాల్వశ్రీరాంపూర్: ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని ఇప్పలపల్లికి చెందిన జాగిలం లక్ష్మి(46) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం ఇంట్లో సమస్యలతో మనోవేదనకు గురై 24న పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు మృతురాలి తండ్రి రాజమౌళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ పేర్కొన్నారు. మృతురాలికి భర్త వెంకటనర్సయ్య, కూతురు రవళి, కుమారుడు మోక్షజ్ఞ ఉన్నారు.

• 'ఖని' గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా దాడి శ్రీనివాస్

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా దాడి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్‌లోని గణేశ్ మండపం ఆవరణలో ఎన్టీపీసీ ప్రాజెక్టు కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కాంట్రాక్టర్ దాడి శ్రీనివాస్‌ను సన్మానించారు.

సింగరేణి ఆసుపత్రి సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తాం


యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న సీతారామయ్య

గోదావరిఖని: సింగరేణి ఆసుపత్రి సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తామని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సింగరేణి ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు, పారామెడికల్ సిబ్బంది సోమవారం యూనియన్‌లో చేరారు. కాగా వారికి కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సింగరేణి హాస్పిటళ్లలో పనిచేస్తున్న కార్మికులు, పారా మెడికల్ సిబ్బందికి పదోన్నతి రాక ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. యాజమాన్యం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. యూనియన్‌లో చేరిన వారిలో సీనియర్ స్టాఫ్‌నర్స్ విజయలక్ష్మి, శ్రీకాంత్, గోపికృష్ణ, రమేశ్, శశికాంత్, కిరణ్, సరిత, స్వరూపరాణి ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, ఆరెల్లి పోషం, కనకరాజు, దాసరి అనిల్, భాస్కర్, సత్యనారాయణ, విద్యాసాగర్, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, ఉప్పులేటి తిరుపతి పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ: ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో జాతీయ సంఘాలైన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీలు విఫలమయ్యాయని టీబీజీకేఎస్ సంఘం ఆర్జీ–2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ ఆరోపించారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారికంగా గుర్తింపు పత్రం స్వీకరించి ఏడాదైనా ఒక్క హామీ కూడా సింగరేణి కార్మికులకు అమలు చేయలేదని విమర్శించారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో 28న అన్ని ఏరియాల బొగ్గు గనులపై ఆందోళన చేపడతామన్నారు. 29న అన్ని జీఎం కార్యాలయాల ఎదుట నిరసన తెలిపి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 2న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం డిమాండ్లకు సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. ఆందోళన కార్యక్రమాల్లో అన్ని విభాగాల సింగరేణి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభాకర్‌రెడ్డి, చంద్రయ్య, రమేశ్, అనిల్‌రెడ్డి, లింగరెడ్డి, అశోక్, సాయి, కమలాకర్, శ్రీనివాస్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

రామగిరి: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీంవర్కర్ల సమస్యలపై సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–2లో కాంట్రాక్టు కార్మికులతో కలిసి సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, స్కీంవర్కర్ల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సులో అన్నిరంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు ఎం.ఓదెలు, కె.సది, పి.శ్రీనివాస్, కె.సంపత్, ఎస్.సంపత్, కె.అజయ్, ఎడ్ల సంపత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు


డోనర్ కార్డులతో సింగరేణి ఉద్యోగులు

యైటింక్లయిన్‌కాలనీ: నేత్రదానంతో అంధులైన ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఆర్జీ–2 ఏరియా మైన్స్ ఒకేషనల్ ట్రెనింగ్ కేంద్రంలో నిర్వహించిన నేత్ర, శరీర, అవయవదానాలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 20మంది సింగరేణి ఉద్యోగులు నేత్రదానానికి ముందుకు రాగా వారికి ఫౌడేషన్ ప్రతినిధులు డోనర్ కార్డులు అందజేశారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను 25 నుంచి సెప్టెంబర్ 8వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓవర్‌మెన్ కిషోర్, తిరుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి

పెద్దపల్లిరూరల్: ఉన్నత విద్యను చదివే విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, అభి, నగేశ్, సోను, మహేశ్ ఉన్నారు.

ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్



నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని: ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ అని బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. బీపీ మండల్ జయంతి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు కనవేన శ్రీనివాస్, గొబ్బూరి వంశీ, కొండా రవీందర్, మంథని లక్ష్మణ్, వేల్పుల గట్టయ్య, ఆసిఫ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ కోచ్‌కు అర్హత సాధించిన పీడీ

ధర్మారం: మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న బైకని కొమురయ్య స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అథ్లెటిక్స్ కోచ్‌కు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్ తెలిపారు. కొమురయ్యను ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు విద్యాలయంలో సన్మానించారు.

డెంగీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


రసాయనం స్ప్రే చేస్తున్న సిబ్బంది

సుల్తానాబాద్: డెంగీపై పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రమేశ్ సూచించారు. పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను సోమవారం ఆయన పరిశీలించారు. పట్టణంలోని ఓ కాలనీలో ఒకరికి డెంగీ పాజిటివ్ రాగా ఇంటి పరిసరాల్లో రసాయనం స్ప్రే చేశారు. కాలనీలో సర్వే చేసి, ఇంటింటా శాంపిల్స్ సేకరించారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలన్నారు. పీహెచ్‌సీ డాక్టర్ ఉదయ్‌కుమార్, పీహెచ్ఎస్ సౌందర్య, ఎమ్ఎల్‌హెచ్‌పీ దివ్య, హెల్త్ సూపర్‌వైజర్ రోజా, ఏఎస్ఎంలు రమాదేవి, చైతన్య, శారద, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.